# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 352 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 9-2 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




# ఢిల్లీ పీఠంపై కమలదళం

## -ఆప్‌ను ఊడ్చి పారేసిన రాజధాని ఢిల్లీ ప్రజలు

- ఇక డబుల్ ఇంజిన్ సర్కార్‌కు రంగం సిద్ధం
- జైలుకెళ్లిన ఆప్ నేతలంతా ఓటమి
- పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం
- చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి
- ఖాతా కూడా తెరవని కాంగ్రెస్ పార్టీ

| పార్టీ | ఆధిక్యం | గెలుపు | మొత్తం |
|---|---|---|---|
| ఆప్ | 0 | 22 | 22 |
| బీజేపీ | 0 | 48 | 48 |
| కాంగ్రెస్ | 0 | 0 | 0 |
| ఇతరులు | 0 | 0 | 0 |

మెజార్టీ మార్క్: 36



**న్యూఢిల్లీ,**
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాలైంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరామం తరవాత బిజెపి అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవినతిని ఏడ్చేస్తానంటూ గద్దెనెక్కిన

-మిగతా 2 లో



## ఆర్థిక మంత్రి నిర్మలతో ఆర్‌బిఐ గవర్నర్ భేటీ

- రూపాయి విలువను నిర్ణయించేది మార్కెట్ శక్తులే
- ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి

**న్యూఢిల్లీ,**
డాలరుతో రూపాయి విలువను మార్కెట్ శక్తులు నిర్ణయిస్తాయని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. దేశీయ కరెన్సీ రూపాయి విలువ క్షీణించడంపై సంజయ్ మల్హోత్రా స్పందించారు. రూపాయి విలువ రోజువారీ మార్పులపై ఆర్‌బీఐ పెద్దగా ఆందళన చెందబోదని తెలిపారు. దీర్ఘకాల, మధ్యస్థ కాలంలో రూపాయి విలువ మార్పుపైనే ఆర్‌బీఐ దృష్టి సారిస్తుందని

-మిగతా 2 లో



## ఢిల్లీలో మారోమారు చేతులెత్తేసిన కాంగ్రెస్

- ఒక్కసీటు కూడా గెలవకుండా జీరోకే పరిమితం

**న్యూఢిల్లీ,**
కాంగ్రెస్ మరోసారి ఢిల్లీలో చేతులెత్తేసింది. ఒకప్పుడు ఢిల్లీ కోటను అప్రతిహతంగా ఏలిన హస్తం పార్టీ వరుసగా మూడో సారి కూడా సున్నా సీట్లకే పరిమితమై రిక్త హస్తాలతో మిగిలింది. చివరకు ఢిల్లీలో ఆ పార్టీ ఉనికే ప్రశ్నార్థకంగా మారిపోయింది. పంతాలకు పోయి తాను అవమానం పాలవడమే

-మిగతా 2 లో



## ఢిల్లీలో అవినీతి ఆప్‌ను చీపురుతో ఊడ్చేశారు

- అవినీతికి రాజకీయాల్లో తావు లేదని తేల్చారు
- ఢిల్లీ ఫలితాలపై కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు

**కరీంనగర్,**
ఢిల్లీ ప్రజలు చీపురుతో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని , ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ప్రజాస్వామ్య బద్ధమైన పాలన

-మిగతా 2 లో




# ఆప్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి

- ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తాం
- ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ
- జీరోతో పోటీపడ్డ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ
- బిజెపి కార్యాయలంలో విజయోత్సవ సభలో మోడీ



**ఇది ఢిల్లీ ప్రజలకు ముమ్మాటికీ పండగ రోజే**

**న్యూఢిల్లీ,**
ఆప్ నుంచి..కేజీవ్రాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి లభించిందని ప్రధాని మోదీ అన్నారు. ఇది ఢిల్లీ ప్రజలకు పండగ రోజని అన్నారు. ఇంతటి విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తామన్నారు. ఢిల్లీలో బీజేపీ విజయం సామాన్యమైనది కాదు.. ఢిల్లీ వికాస్ , విజన్ కోసం ముందుకెళ్తామన్నారు. ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారు. ఢిల్లీ ప్రజల సేవకోసమే బీజేపీ ఉన్నదని అన్నారు. ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయ

-మిగతా 2 లో



## కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?

- బీజెపి ఎమ్మెల్యే వ్యాఖ్యలు దారుణం
- క్షేత్రస్థాయిలో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి
- ఆర్ఎస్ ప్రవీణ్ కష్టకాలంలో మనతో కలిశారు
- తెలంగాణ భవన్‌లో కాగజ్‌నగర్ కార్యకర్తల భేటీలో కేటీఆర్

**హైదరాబాద్,**
సిర్పూర్ కాగజ్ నగర్‌ను మహారాష్ట్రలో కలపమని అక్కడి బీజేపీ ఎమ్మెల్యే సోయిలేకుండా మాట్లాడుతున్నాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాగజ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మనసులో ఉన్న మాట తనకు

-మిగతా 2 లో



## మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

- పెండింగ్‌లో ఉన్న రూ. 408.40 కోట్లు చెల్లించండి
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్‌కు భట్టి వినతి

**న్యూఢిల్లీ,**
తెలంగాణ రాష్టానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సప్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. గతంలోనూ ఈ అంశాలకు

-మిగతా 2 లో

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫోకస్

**హైదరాబాద్,**
స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. లోకల్ బాడీ ఎన్నికలకు కేడర్‌ను గులాబీ పార్టీ సిద్ధం చేస్తోంది. శనివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో వికారాబాద్ జిల్లా నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి

-మిగతా 2 లో




## ఢిల్లీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం

- అవినీతిపై తమ పోరాటం కొనసాగుతుందన్న రాహుల్

**న్యూఢిల్లీ,,**
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. ప్రజల తీర్పును గౌరవిస్తామని చెప్పారు. ఢిల్లీ ప్రజల హక్కులు,అభివృద్ధి కోసం కాంగ్రెస్ పోరాడుతుందన్నారు. ఢిల్లీ కాలుష్యం,ధరల పెరుగుదల, అవినీతిపై తమ పోరాటం కొనసాగుందని ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, మద్దతుగా

-మిగతా 2 లో



# ఢిల్లీ పీఠంపై కమలదళం

(మొదటి తరువాయి)

ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శనివారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 48 సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ఎక్కడా ఖాతా తెరవలేదు. పోటీ బిజెపి, ఆప్ మధ్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడించాయి. మొత్తంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బిజెపి హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ప్రకటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే..ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజీవ్రాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజీవ్రాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢిల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజీవ్రాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢిల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ని విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన కేజీవ్రాల్ తన పదవికి రాజీనామా చేసి, అతిశీ మార్లెనాకు ఢిల్లీ పగ్గాలు అప్పగించి, అనధికార సీఎంగా పనిచేశారనే వాదనలు ఉన్నాయి. అయితే, తన నిజాయితీని ఢిల్లీ ప్రజలు నమ్ముతారని, మళ్లీ తననే అధికారంలోకి తీసుకువస్తారని కేజీవ్రాల్ భావించారు. తన నిజాయితీకి అసెంబ్లీ ఎన్నికలు రెఫరెండం అని, తనను కాపాడే బాధ్యత ఢిల్లీ ఓటర్లదే అని సెంటిమెంట్ కామెంట్స్ చేశారు. అయినా కూడా జైలుకు వెళ్లి వచ్చిన ముగ్గురు నేతలకు ఓటమి తప్పలేదు. ఇకపోతే కేజ్రీవాల్‌ను మాజీ సిఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఓడించి సంచలనం సృష్టించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. ఘన విజయాన్ని అందించారు. కమలదళం హోరులో.. గత మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కొట్టుకుపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ (36)ను దాటి 43 స్థానాల్లో విజయం సాధించింది. మరో 5 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. అంటే 48 స్థానాల్లో కమలం హవా కనబర్చింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది. అంతేకాదు.. ఆప్ అధినేత కేజీవ్రాల్ సహా పలువురు పార్టీ పెద్దలకూ ఓటమి తప్పలేదు. ఫలితాల్లో ఆప్ 19 చోట్ల విజయం సాధించింది. మరో 3 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. మొత్తంగా 22 స్థానాలకు పరిమితమైంది. ఇక, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లోనూ ఏ మాత్రం ప్రభావం చూపించలేక పోయింది. కనీసం ఒక్క స్థానంలోనూ ఆధిక్యం సాధించలేకపోయింది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ కేజీవ్రాల్ న్యూదిల్లీ స్థానం నుంచి ఓటమి చవిచూశారు. భాజపా అభ్యర్థి పర్వేశ్ వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు రావడం గమనార్హం. దిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా జంగ్‌పురాలో విజయం దక్కలేదు. తన సమీప భాజపా అభ్యర్థి తర్విందర్ సింగ్ చేతిలో కేవలం 675 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ.. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆది నుంచి వెనుకంజలో ఉన్న ఆమె చివరి రౌండ్లలో అనూహ్యంగా పుంజుకున్నారు. భాజపా అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆప్ సీనియర్ నేత సత్యేంద్ర జైన్ షాకూరి బస్తీలో ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి కర్నాల్ సింగ్ 20,998 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాష్ స్థానంలో పరాజయం పాలయ్యారు. ఈ స్థానంలో భాజపా నాయకురాలు శిఖా రాయ్ 3,188 ఓట్ల తేడాతో నెగ్గారు. బిజ్వాసన్ నియోజకవర్గం నుంచి భాజపా నేత కైలాశ్ గెహ్లోత్ విజయం సాధించారు. తన సమీప ఆప్ అభ్యర్థి సురేందర్ భరద్వాజ్‌పై 9,833 ఓట్లతో గెలుపొందారు. భాజపా నేత అర్విందర్ సింగ్ లవ్లీ గాంధీ నగర్‌లో విజయం సాధించారు. ఆప్ అభ్యర్థిపై 12,748 ఓట్ల మెజార్టీతో నెగ్గారు.

## కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?

(మొదటి తరువాయి)

అర్థమైందని.. ఇదే విషయాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకతను ఉపయోగించుకొని వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్న మనపార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శనివారం జరిగిన సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం కోసం 400 కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చిన పార్టీ కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. అధికారం లేకున్నా.. అర్ధ రూపాయి డబ్బులు ఇవ్వకున్నా.. కేసీఆర్ మీద ప్రేమతో 400 కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ వచ్చిన ప్రతి ఒక్క సోదర సోదరీమణునికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలుగుతామని అన్నారు. అందరికీ వెలుగునిచ్చే సూర్యుడు కూడా అప్పుడప్పుడు మబ్బుల చాటుకు వెళ్లొస్తాడని.. అలాగే కేసీఆర్ కూడా ప్రజల ఆశీర్వాదంతో తిరిగి అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. 2009లో శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా పది సీట్లు మాత్రమే గెలిచినా సిర్పూర్ కాగజ్ నగర్ లో కూడా గులాబీ జెండా ఎగిరిందని అన్నారు. కాగజ్ నగర్ లో ఉన్న ప్రత్యేకమైన ప్రేమతో అక్కడ ఉన్న ఏకైక పరిశ్రమ కాగజ్‌నగర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని చెప్పారు. పేపర్ మిల్లును ఓపెన్ చేసేందుకు ముంబై, కలకత్తా వంటి అనేక ప్రాంతాల్లో పర్యటించి అనేక కంపెనీలను కలిసి జేకేతో మాట్లాడి పేపర్ మిల్లును తిరిగి ఓపెన్ చేయించానని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న మన పార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ గారి ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఇచ్చిన అనేక అవకాశాలను, పదవులను వదులుకొని బహుజన అభివృద్ధి కోసం మన పార్టీలో ఆయన చేరారని పేర్కొన్నారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్ నగర్ కార్యకర్తలు పనిచేసి అద్భుతమైన ఫలితాలను సాధించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## ఆప్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి

(మొదటి తరువాయి)

ఢంకా మోగించిన విషయం తెలిసిందే. మొత్తం70 కి పైగా అసెంబ్లీ స్థానాలకు బీజేపీ48 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. మ్యాజిక్ ఫిగర్ ను దాటి 27 ఏళ్ల తర్వాత అధికారం చేపట్టబోతుంది. బిజెపి కార్యాలయంలో జరిగిన విజయోత్సాహ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు అమిత్ షా, నడ్డాలు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ఢిల్లీ నేతలు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..ఆప్ అరాచకాలు.. ఆడంబరాలకు ఇది అంతం అన్నారు.. మూడో సారి లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించాం. మోదీ గ్యారంటీలను ఢిల్లీ ప్రజలు నమ్మారు.. షార్ట్ కట్ రాజకీయాలకు షాకిచ్చి ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. దిల్లీలో విజయం సామాన్య విజయం కాదు. వికసిత్ రాజధానిగా మార్చే అవకాశం మాకు ఇచ్చారు. దిల్లీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాం. మా పార్టీపై నమ్మకం ఉంచిన దిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు. దిల్లీ ప్రజలు చూపించిన ప్రేమను అనేక రెట్లు పెంచి తిరిగిస్తాం. పదేళ్ల కష్టాలు, సమస్యల నుంచి దిల్లీకి విముక్తి లభించింది. పదేళ్లపాటు దిల్లీని అహంకారంతో పరిపాలించారని అన్నారు. ఇక నుంచి దిల్లీలో వికాస్, విజన్, విశ్వాస్ నినాదాలతో పరిపాలన. దిల్లీ విజయానికి కష్టపడిన కార్యకర్తలకు అభినందనలు. నిజమైన విజేతలు దిల్లీ ప్రజలే. అడ్డదారుల్లో వచ్చిన వారికి ప్రజలు షాక్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా 3 సార్లు మొత్తం సీట్లు మాకే ఇచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కారుపై ఇక్కడి ప్రజలు నమ్మకం ఉంచారు. హరియాణా, మహారాష్ట్రలో కూడా గొప్ప విజయం సాధించాం అన్నారు. దిల్లీ మామూలు నగరం కాదు.. మినీ భారత్. దిల్లీలో గెలిచామంటే దేశమంతా భాజపాను దీవించినట్లే. దిల్లీ అభివృద్ధికి నాది గ్యారెంటీ. మెట్రో పనులు ముందుకెళ్లకుండా ఆప్ నేతలు అడ్డుకున్నారు. ఆయుష్మాన్ భారత్ లాభం దిల్లీ ప్రజలకు దక్కకుండా చేశారు. దిల్లీలో అభివృద్ధికి ఎవరు అడ్డు పడుతున్నారో ప్రజలు గ్రహించారు. అన్నీ ఆలోచించే ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకున్నారు. దిల్లీ అభివృద్ధి కోసం పగలు, రాత్రి పనిచేస్తాం. పూర్వాంచల్ ప్రజల ప్రేమ, విశ్వాసం ఎప్పటికీ మరిచిపోలేం. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చు. మన పనితీరు చూసే అనేక రాష్ట్రాల్లో మళ్లీ మనకే అధికారం కట్టబెట్టారు. హరియాణాలో సుపరిపాలనకు నాంది పలికాం. మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలా అండగా ఉన్నాం. ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారు. సుపరిపాలన ఫలాలు పేదలు, మధ్యతరగతి ప్రజలకు దక్కాయి. దిల్లీ మెట్రోను మొట్టమొదట మేమే ప్రారంభించాం. అనేక నగరాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నాం. దిల్లీని వాయుకాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పీడిస్తున్నాయి. దిల్లీని సరికొత్త ఆధునిక నగరంగా మారుస్తాం' అని మోదీ హామీ ఇచ్చారు. ఇక కాంగ్రెస్ జీరోతో పోటీ పడిందని ఎద్దేవా చేశారు.

## మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

(మొదటి తరువాయి)

సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు.అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్ల ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధప్రదేశ్ పవర్ ÷నాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ÷నాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది. ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక మంత్రి నిర్మలతో ఆర్‌బిఐ గవర్నర్ భేటీ

(మొదటి తరువాయి)

చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. డాలరుతో రూపాయి మారకం విలువ 87.50గా ఉంది. ఆర్‌బీఐ తాజాగా 25 బేసిస్ పాయింట్ల మేర రెపోరేటును సవరించిన నేపథ్యంలో 9 పైసలు మేర బలపడింది. ఈ నేపథ్యంలో మీడియా ప్రతినిధుల నుంచి రూపాయి పతనంపై ప్రశ్న ఎదురవ్వగా.. ఆర్‌బీఐ గవర్నర్ స్పందించారు. 'రూపాయి విషయంలో ఆర్‌బీఐ వైఖరిలో ఎలాంటి మార్పు లేదు. రూపాయి విలువ స్థాయిని గానీ, ఒక బ్యాండ్‌ను గానీ మేం చూడబోం. ఎప్పుడైన భారీ స్థాయిలో ఒడుదొడుకులు ఎదుర్కొంటే జోక్యం చేసుకుంటాం. రోజువారీ విలువ తగ్గడం, పెరగడం గురించి పట్టించుకోం' అని గవర్నర్ పేర్కొన్నారు. రూపాయి విలువ 5 శాతం క్షీణిస్తే దేశీయంగా ద్రవ్యోల్బణం 30-35 బేసిస్ పాయింట్ల మేర ప్రభావం పడుతుందని మల్హోత్రా చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి, వృద్ధి ద్రవ్యోల్బణ అంచనాలను రూపొందించినప్పుడు ప్రస్తుత డాలరు- రూపాయి విలువను పరిగణనలోకి తీసుకున్నామన్నారు. అంతర్జాతీయ పరిణామాల వల్లే రూపాయి వల్లే రూపాయి విలువ క్షీణిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై చేస్తున్న ప్రకటనలు ఇందుకు కారణమవుతున్నాయని చెప్పారు. త్వరలోనే దీనికో పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇది దేశీయంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడానికి దోహదపడుతుందన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచేందుకు చాలా అస్త్రాలు తమ వద్ద ఉన్నాయని, అవసరం అయినప్పుడు వినియోగిస్తామన్నారు.

## ఢిల్లీలో అవినీతి ఆప్‌ను చీపురుతో ఊడ్చేశారు

(మొదటి తరువాయి)

ఢిల్లీ ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ఇక తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవబోతున్నామని అన్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి అధికారమేనని అన్నారు. శనివారం కరీంనగర్‌లో బీజేపీ పట్టభద్రుల సంకల్పయాత్ర జరిగింది. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఈ యాత్రలో పాల్గొన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు తమకు వద్దని ప్రజలు అనుకున్నారని బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనని అన్నారు. మేధావివర్గం అంతా బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మేధావివర్గం, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో ప్రజా సమస్యలపై ప్రశ్నించేది బీజేపీ ఒక్కటేనని బండి సంజయ్ పేర్కొన్నారు.

## ఢిల్లీలో మారోమారు చేతులెత్తేసిన కాంగ్రెస్

(మొదటి తరువాయి)

కాకుండా ఆప్ పార్టీకి కూడా కష్టాలు తెచ్చిపెట్టింది. 2008లో చివరిసారిగా ఢిల్లీలో అధికారం సాధించిన కాంగ్రెస్ ఆ తర్వాత క్రమంగా బలహీన పడింది.వ్యూహాత్మకంగా కాంగ్రెస్ చేసిన తప్పులు ఆ పార్టీతో పాటు ఆప్‌ను కూడా ఢిల్లీ ఎన్నికల్లో దెబ్బకొట్టాయి. ఇండియా కూటమిలో భాగస్వాములైన కాంగ్రెస్, ఆప్ పార్టీల మధ్యన కొరవడిన సమన్వయం బీజేపీకి కలిసి వచ్చింది. ఇన్నాళ్లూ ఆప్‌తో కలిసి బీజేపీని తిట్టిన కాంగ్రెస్, ఢిల్లీ ఎన్నికలకు వచ్చే సరికి ఆప్‌ను కూడా తీవ్రంగా విమర్శించింది. ఆ ద్వంద్వ నీతిని చాలా మంది హర్షించలేదు. అలాగే ఎన్నికల్లో నడిపించే నాయకుడు కూడా లేకుండా పోవడంతో కాంగ్రెస్ నామమాత్రపు పార్టీగా మిగిలిపోయింది. ఢిల్లీ పీఠాన్ని 1998లో గెలుచుకున్న కాంగ్రెస్ వరుస విజయాలు సాధించి తనకు ఎదురు లేదనిపించుకుంది. షీలా దీక్షిత్ నాయకత్వంలో 1998, 2003, 2008 ఎన్నికల్లో వరుస విజయాలు సాధించింది. అయితే ఆ తర్వాత ఢిల్లీలో పరిస్థితి మారింది. 2012లో దేశ రాజధానిలో జరిగిన నిర్భయ ఘటన దేశం మొత్తాన్ని ఉలిక్కి పడేలా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతకు కారణమైంది. ఆ తర్వాత అన్నా హజారే, అరవింద్ కేజ్రివాల్ అవినీతిపై చేసిన వ్యతిరేక పోరాటం ఢిల్లీలోనే కాదు, దేశం మొత్తం మీద కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించింది. అప్పట్నుంచి ఢిల్లీలో కాంగ్రెస్ కోలుకోలేకపోయింది. 2013లో ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావం కాంగ్రెస్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టింది. 2013 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్ బ్యాంక్ చాలా వరకు ఆప్ వైపు మొగ్గింది. దీంతో కాంగ్రెస్ కేవలం 8 సీట్లకే పరిమితమైంది. ఇక, 2015 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆ ఎనిమిది స్థానాలను కూడా కోల్పోయి చేతులెత్తేసింది. అప్పట్నుంచి వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా సాధించలేక చతికిలపడింది. బీజేపీ విధానాలు, సిద్ధాంతాలు నచ్చని వారు ఇంతకు ముందు కాంగ్రెస్ వైపు ఉండేవారు. ఆప్ వచ్చిన తర్వాత ఢిల్లీ, సరిహద్దు రాష్ట్రాల్లో కాంగ్రెస్ మసకబారడం మొదలైంది. కాంగ్రెస్ సాంప్రదాయ ఓటు బ్యాంక్ ఆప్ వైపు మళ్లిపోయింది. అప్పట్నుంచి కాంగ్రెస్‌కు ఢిల్లీలో సరైన నాయకుడే లేకుండాపోయాడు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫోకస్

(మొదటి తరువాయి)

కల్వకుంట్ల తారక రామారావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలపై కేడర్‌కు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలని గులాబీ పార్టీ పట్టుదలతో ఉంది. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా బీఆర్ఎస్ ఉంది. ఈ నేపథ్యంలో గ్రామాలను ప్రభావితం చేసే స్థానిక సంస్థల ఎన్నికలపై కారు పార్టీ దృష్టి సారించింది. మాజీమంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశం ఆదివారం జరగనుంది. ఆదివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నారు. బీసీల కులగణనతోపాటు ప్రస్తుత రాజకీయాలపై బీఆర్ఎస్ తరఫున కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉంది.

## ఢిల్లీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం

(మొదటి తరువాయి)

నిలిచిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. 70 అసెంబ్లీ సీట్లున్న ఢిల్లీలో బీజేపీ 48 సీట్లు గెలుచుకోగా.. ఆప్ 22 స్థానాలతో సరిపెట్టుకుంది. కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేదు. కాంగ్రెస్ వరుసగా 2015, 2020 , 2025లో జరిగిన మూడు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేదు. ఢిల్లీలో ఆప్,కాంగ్రెస్ విడిగా పోటీచేయడం వల్లే ప్రతిపక్షాల ఓట్లు చీలి బీజేపీ గెలిచిందనే చర్చ కూడా జరుగుతోంది. 11 స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల ఆధిక్యం కంటే కాంగ్రెస్ అభ్యర్థులకు ఎక్కువ ఓట్లు వచ్చాయి. దీన్ని బట్టి రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తే ఫలితం బీజేపీకి వ్యతిరేకంగా ఉండేదనే వాదన వినిపిస్తోంది.

## తెలుగు పంచాంగం 9/2/2025,ఆదివారం

**సమయ సమాచారం:**
**సూర్యోదయం:** ఉదయం 6:49
**సూర్యాస్తమయం:** సాయంత్రం 6:11
**తిథి:**
**శుక్ల పక్ష ద్వాదశి:** ఫిబ్రవరి 8 రాత్రి 8:16 నుండి ఫిబ్రవరి 9 సాయంత్రం 7:25 వరకు
**శుక్ల పక్ష త్రయోదశి:** ఫిబ్రవరి 9 సాయంత్రం 7:25 నుండి ఫిబ్రవరి 10 సాయంత్రం 6:57 వరకు
**నక్షత్రం:**
**ఆరుద్ర:** ఫిబ్రవరి 8 సాయంత్రం 6:07 నుండి ఫిబ్రవరి 9 సాయంత్రం 5:52 వరకు
**పునర్వసు:** ఫిబ్రవరి 9 సాయంత్రం 5:52 నుండి ఫిబ్రవరి 10 సాయంత్రం 6:00 వరకు
**శుభ సమయాలు:**
**అమృతకాలం:** ఉదయం 7:58 నుండి 9:33 వరకు
**అభిజిత్ ముహూర్తం:** మధ్యాహ్నం 12:07 నుండి 12:53 వరకు
**అశుభ సమయాలు:**
**రాహుకాలం:** సాయంత్రం 4:46 నుండి 6:11 వరకు
**యమగండం:** మధ్యాహ్నం 12:30 నుండి 1:55 వరకు
**దుర్ముహూర్తం:** సాయంత్రం 4:40 నుండి 5:25 వరకు
**వర్జ్యం:** ఉదయం 5:57 నుండి 7:33 వరకు
**పండితుల సూచన:**
ఆదివారం రోజున సూర్యనారాయణ స్వామి పూజ శ్రేయస్కరం. సూర్యారాధన ద్వారా ఆరోగ్యం మరియు శాంతి లభిస్తాయి.


# ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ విజయం చారిత్రాత్మకం

**– తల్లోజు ఆచారి**



**ఆమనగల్లు, ఫిబ్రవరి 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దేశ రాజధానిలో బీజేపీ చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. “ఢిల్లీ అయినా గల్లీ అయినా, బీజేపీతోనే మనసంతా! మన నరేంద్ర మోదీతోనే మేమంతా!” అని ప్రజలు భరోసా చాటారు. ఈ సందర్భంగా, ఆమనగల్ మున్సిపాలిటీలలో బీజేపీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని తల్లోజు ఆచారి అన్నారు. కేజ్రీవాల్ అవినీతి పాలనకు చరమగీతం పాడి, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని అవినీతిరహిత, అభివృద్ధి ప్రభుత్వానికే ప్రజలు జై కొట్టారని తెలిపారు. మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబెర్ తల్లోజు ఆచారి మాట్లాడుతూ, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ప్రజలు అద్భుతమైన తీర్పునిచ్చారని, రాహుల్ గాంధీ, అరవింద్ కేజ్రీవాల్ హామీలను ప్రజలు నమ్మలేదని, ఆప్ మరియు కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత ఉందో తాజా ఫలితాలు బట్టి అర్థమవుతోందన్నారు. ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో విజయం సాధించడం హర్షనీయం అని తెలిపారు. కాంగ్రెస్ మరియు ఆప్ ఎన్ని రకాలుగా ప్రచారాలు చేసినప్పటికీ ప్రజలు వారిని తిరస్కరించి డబుల్ ఇంజన్ సర్కార్ కావాలని కోరుకున్నారని, గత పార్లమెంట్ ఎన్నికల్లోను ఢిల్లీ ప్రజలు బీజేపీకి పూర్తి మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మాజీ జెడ్పిటిసి కండె హరి ప్రసాద్, ఆమనగల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రాంపాల్ నాయక్, ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, ఆమనగల్ మండలం రూరల్ అధ్యక్షుడు కేకే, నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ నెంబర్ చెక్కల లక్ష్మణ్, సింగం సీనయ్య, కల్వకుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ నరసింహ, కౌన్సిలర్లు కృష్ణ యాదవ్, కృష్ణా నాయక్, ఝాన్సీ శేఖర్, శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ సింగ్, నాగర్ కర్నూల్ జిల్లా బీజెవైయమ్ కో కన్వీనర్ రవి రాథోడ్, ఆమనగల్ మండలం బీజేవైఎం అధ్యక్షుడు వరికుప్పల శ్రీనివాస్, కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ ప్రశాంత్, వడ్డె రాజు, లక్కీ లక్ష్మణ్, బుచ్చయ్య, రమేష్ గౌడ్, శ్రీశైలం, గోజే ఆనంద్, జంగయ్య, బాబు, రాఘవేందర్, నరేందర్ రాథోడ్, శ్రీను, బాలు గోరటి గిరి, నరసింహ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 12న డిస్ట్రిక్ట్ గవర్నర్ డి.కోటేశ్వరరావు పర్యటన



**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డి.కోటేశ్వరరావు ఈనెల 12న రంగారెడ్డి జిల్లా, నాగర్ కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటన వివరాలు ప్రకారం, కోటేశ్వరరావు ఉదయం 9 గంటలకు కడ్తాల్ మండల కేంద్రానికి చేరుకొని ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం జంబుల రంగనాయకమ్మ పార్కును సందర్శించి, కంటి క్లినిక్ మరియు లయన్స్ నేత్ర చికిత్సలయాన్ని సందర్శిస్తారు. బస్టాండ్ సమీపంలో ఏర్పాటుచేసిన ఉచిత అంబలి కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఆ తర్వాత కేశంపేట్ మండలంలోని పాటిగడ్డలో నిర్మిస్తున్న బస్ షెల్టర్ ను ప్రారంభించి, తలకొండపల్లి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను సందర్శిస్తారు. చుక్కాపూర్, ఆమనగల్ మండల కేంద్రాల్లోని పాఠశాలలను పరిశీలిస్తారు. అనంతరం నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలను పరిశీలిస్తారు. చివరగా, కల్వకుర్తి పట్టణంలో గల లయన్స్ డయాగ్నోస్ సెంటర్ ను సందర్శిస్తారు. అనంతరం శ్రీ సరస్వతి విద్యాలయంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్లు యస్.నరెందర్ రెడ్డి, జి.చెన్నకిషన్ రెడ్డి, జూలూరి రమేశ్ బాబు, ఫస్ట్ వైస్ గవర్నర్ డాక్టర్ జి.మహేంద్ర కుమార్ రెడ్డి, సురేశ్ జగ్నాని, రీజియన్ చైర్మన్ తెప్ప శీను, జోన్ చైర్మన్ సంపత్ జనార్దన్ రెడ్డి, జిల్లా చైర్మన్ లు పాల్గొననున్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

# మహేశ్వరం మండల బీజేపీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న నర్సింహారెడ్డి, శ్రీరాములు



**మహేశ్వరం, ఫిబ్రవరి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల బీజేపీ అధ్యక్షుడు యదీష్ ఆధ్వర్యంలో నాగారంలో నిర్వహించిన మండల బీజేపీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. అనంతరం, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని పురస్కరించుకుని, నాగారం చౌరస్తాలో నిర్వహించిన బీజేపీ విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, శ్రీరాములు మాట్లాడుతూ, “దేశ రాజధాని ఢిల్లీలో 27 సంవత్సరాల తర్వాత బీజేపీ ఘన విజయం సాధించింది. కేజ్రీవాల్ మరియు రాహుల్ గాంధీ దొంగ హామీలను ప్రజలు నమ్మకపోవడంతో, అవినీతిపరులను ఓడించామని,” అన్నారు.‘ఢిల్లీ లిక్కర్ స్కాంలో భాగస్వాములైన టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు బర్తరఫ్ చేస్తే, ఇప్పుడు అదే కేసులో నిందితులైన కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని ఢిల్లీ ప్రజలు తిరస్కరించారు,” అని శ్రీరాములు అన్నారు.‘ప్రజలు చాలా చైతన్యవంతులై, అవినీతిపరులను ఓడించి, నిజాయితీగల భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇచ్చారు. నరేంద్ర మోడీ చేసే పనులు చెప్పినట్లు పూర్తి చేస్తారని,” ఆయన గుర్తు చేశారు. “రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీజేపీ విజయం సాధించేలా రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది,” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ మండల ఎంపీపీ కుండే వెంకటేష్, మాజీ మండల అధ్యక్షుడు మాధవచారి, మాజీ ఎంపిటిసి సుదర్శన్ యాదవ్, జిల్లా నాయకులు యాదయ్య గౌడ్, మాజీ సర్పంచ్‌లు శంకర్, కాసుల సురేష్, శైలజ శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు కుండే కుమార్, శ్రీనివాస్ యాదవ్, రఘువీర్, శ్రీశైలం, ప్రభాకర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు మరియు బీజేవైఎం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ వేదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

**–ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీనివాస్ యాదవ్ దంపతులు**



**తలకొండపల్లి, ఫిబ్రవరి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల గ్రామంలో శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ ధర్మకర్తలు గూడ యాదగిరి నరసింహ శాస్త్రి, శ్రీనివాస మూర్తి, వేద పండితులచే అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా, మాజీ సర్పంచ్ మరియు మాజీ ఎంపీపీ సిఎల్ సంగీత శ్రీనివాస్ యాదవ్ దంపతులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ జడ్పీ కో ఆప్షన్ మూజ్బూర్ రహేమాన్, నాయకులు విష్ణువర్ధన్ యాదవ్, నరేందర్ గౌడ్, కటికల యాదయ్య, రాజు గుప్తా, మోహన్ రెడ్డి, సంపత్, శ్రీశైలం, శేఖర్ యాదవ్, ప్రహ్లాద్ గౌడ్, ఆంజనేయులు, లింగం, యుగేందర్ గౌడ్, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**–ఎమ్మెల్యే – కసిరెడ్డి నారాయణరెడ్డి**



**కడ్తాల్, ఫిబ్రవరి 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ పట్టణ కేంద్రంలోని సిఆర్ఆర్ ఫండ్, సీడీఎఫ్ ఫండ్ ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా కేటాయించిన 35 లక్షల నిధుల వ్యయంతో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, స్థానిక అధికారులు, నాయకుతో కలిసి కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కడ్తాల్ మండల వివిధ గ్రామాలకు 28 పనులకు సిఆర్ఆర్ ఫండ్ ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా కేటాయించబడిన 1.30 కోట్లతో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ మరియు ఇతర పనులు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కడ్తాల్ పట్టణ ఎస్సీ కాలనీలకు రాష్ట్ర సిఆర్ఆర్ ఫండ్ మరియు ప్రభుత్వం సీడీఎఫ్ ఫండ్ ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా కేటాయించబడిన 35 లక్షల నిధుల వ్యయంతో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీలు నిర్మిస్తామన్నారు. కడ్తాల్ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ఆ దిశగా మా స్థానిక నాయకులతో కలిసి తాను శాయశక్తుల కృషి చేస్తున్నానని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందని అన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ, వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గుడురు శ్రీనివాస్ రెడ్డి, అధికారులు ఎంపీడీవో సుజాత, గ్రామ సెక్రెటరీ అల్లాజీ, డిసిసి ప్రధాన కార్యదర్శి భీఖ్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మండల పార్టీ అధ్యక్షులు బీచ్యా నాయక్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షులు రామకృష్ణ, సేవాదళ్ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, ఎస్సీ సెల్ మండల అద్యక్షులు పోతుగంటి అశోక్, బిసి సెల్ మండల అధ్యక్షులు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

-భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు భజనలు

-విష్ణు సహస్రనామ పారాయణ మండలి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం

-భక్తులకు అన్నదానం చేసిన ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు



**షాద్ నగర్, ఫిబ్రవరి 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు ఆధ్వర్యంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ మండలి షాద్నగర్ ఆధ్వర్యంలో దేవాలయ ఆవరణలో 41సార్లు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రధాన అర్చకులు రఘుపతిరావు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావును దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విష్ణు సహస్రనామ పారాయణ మండలి సభ్యులు నక్క నరసింహులు యాదవ్, ఆదిరాల కలమ్మ, శంకరయ్య, భూపాల్ రెడ్డి, పరశురాం, శ్రవణ్ కుమార్, భజన భక్త బృందం సభ్యులు వసంత రావు, అన్నారం రఘు గౌడ్, రాఘవేందర్ గౌడ్, గడ్డమీది రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, రఘునందన్ రెడ్డి, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## చీపురును ఛీ కొట్టారు చేతిని చిదిమేశారు కమలాన్ని వికసింపజేశారు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దేశ రాజధానిలో బీజేపీ అప్రతిహత విజయాన్ని సాధించింది. "ఢిల్లీ అయినా% గల్లీ అయినా, బీజేపీతోనే మనసంతా! మన నరేంద్ర మోడీతోనే మేమంతా!" అని ప్రజలు తన భరోసా చాటారు. ఈ విజయంలో కీలకంగా నిలిచిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ, "దేశ అభివృద్ధికి, ప్రజాసేవకు అంకితమైన నాయకత్వాన్ని బీజేపీ ప్రజలకు అందిస్తున్నది. ప్రజలు బీజేపీ పాలన పట్ల ఉత్సాహాన్ని, విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ విజయంతో మరోసారి కమలం వికసించింది," అని పేర్కొన్నారు. "నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రజల మద్దతుతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు బీజేపీ సిద్ధంగా ఉంది," అని ఆయన చెప్పారు. ఢిల్లీ ఎన్నికల విజయాన్ని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు సంబురాలు నిర్వహించారు.

## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 75 వేల రూపాయల ఆర్థిక సాయం



**కడ్తాల్, ఫిబ్రవరి 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. మండలంలోని సాలార్ పూర్ గ్రామంలో ఉమ్మడి సాయిలు, నార్లకుంట తండా, వంకరాయి తండాలలో ఇస్లావత్ కేస్లి, ఆంగోత్ అఖిల, శంకర్, సోమ్లా, బిచాని, దేవ్ సింగ్, భాస్కర్ కుటుంబాలను పరామర్శించారు. వాసుదేవపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చెన్నారం గ్రామాలో శుక్రవారం సాయంత్రం శివ మరణించడంతో శివ కుటుంబ సభ్యులను పరామర్శించి శివ మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. చల్లపల్లి గ్రామపంచాయతీలో మంగళపల్లి యాదయ్య, ఏదుల పెంటయ్య, రేవల్లి సాలమ్మ, గనుగుమర్ల గ్రామంలో నేనావత్ రవి, కడ్తాల్ మండల కేంద్రంలో వరికుప్పలు బాలయ్య కుటుంబ సభ్యులు పరామర్శించారు. శనివారం 15 కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున 15 కుటుంబాలకు 75000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు లచ్చి రామ్ నాయక్ ,ప్రియా రమేష్, సాయిలు, మాజీ సర్పంచులు హరిచంద్ నాయక్, పూజా, దేవా, నరేందర్ నాయక్ ,కృష్ణయ్య, నాయకులు రామచందర్, బాబా, జంగయ్య, రమేష్ , శ్రీను, గోపాల్ ,రమేష్, భాస్కర్, రాజు, మల్లేష్, శ్రీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ తొలి సమావేశం

తొలి సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, ఫిబ్రవరి 8(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సింగరేణి దేశం, రాష్ట్రం ప్రగతిలో చాలా కీలకమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈరోజు హైదరాబాద్ లోని అసెంబ్లీ లో ప్రభుత్వ సంస్థల కమిటీ తొలి సమావేశం ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఎనర్జీ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ యన్.బలరామ్ , తెలంగాణ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్), మాధవి, అసెంబ్లీ సెక్రటరీ నరసింహ చార్యులు, కమిటీ సభ్యులు మక్కాన్ సింగ్ ఠాగూర్, సంజీవ రెడ్డి, తాత మధు, మీర్జా రియాజ్ ఉల్ హాసన్ ఎఫెండి, తోట లక్ష్మీ కాంత రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సింగరేణి దేశ, రాష్ట్ర ప్రగతిలో కీలకంగా అని పేర్కొన్నారు.సింగరేణి లాభాల బాటలో పయనిస్తూ అత్యధిక లాభాలను నమోదు చేయటం శుభపరిణామం అని తెలిపారు.గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం నికర లాభాలు రూ.4,701 కోట్లు కాగా ఇందులో రూ.2,412 కోట్లలో 33 శాతం కింద రూ.796 కోట్లను కార్మికులకు పంచడం హర్షించదగ్గ విషయం అని పేర్కొన్నారు. సింగరేణి ప్రాంతాల్లో అభివృద్ధి కోసం డీ.ఎం.ఎఫ్.టీ నిధులను, సి.ఎస్.ఆర్ నిధులను ప్రణాళిక బద్దంగా వాడుకోవాలని చెప్పారు. అలాగే సింగరేణి ఉద్యోగుల కోసం క్రమం తప్పకుండా మెడికల్ బోర్డు ను పెట్టాలను కోరారు. అలాగే మెడికల్ బోర్డు లో ఉన్న ఖాళీలను నింపాలని కోరారు. అతి త్వరలో సింగరేణి ఏరియాలో ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ సందర్శించడం జరుతుందని తెలిపారు. ఈ రోజు ఉదయం కమిటీ తొలి సమావేశానికి ముందు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ అయిన వీర్లపల్లి శంకర్ అసెంబ్లీ లో తమ కార్యాలయం ను ప్రారంభించారు. కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎనర్జీ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరామ్, తెలంగాణ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్), మాధవి, అసెంబ్లీ సెక్రటరీ నరసింహ చార్యులు , అసెంబ్లీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు దరఖాస్తులను వెంటనే డిజిటలైజేషన్ చేయాలి

తాహసిల్దార్ లకు జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశం



**వనపర్తి, ఫిబ్రవరి 8(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ప్రజా పాలన, గ్రామ సభల్లో రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను డిజిటలైజేశన్ చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోనే కాన్ఫరెన్స్ హాల్ నుండి కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులపై అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తో కలిసి ఎంపీడీవోలు, తహసీల్దారులతో వెబెక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అతి త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీడీవోలు, మునిసిపల్ సిబ్బంది బిజీగా ఉన్నందున ప్రజా పాలన, గ్రామసభల సమయంలో వచ్చిన రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులను తహసిల్దార్లకు సమర్పించవలసిందిగా ఆదేశించారు. తహసిల్దార్లు ఈ దరఖాస్తులను తమ అందుబాటులోకి తీసుకొని ఫిబ్రవరి 12వ తేదీ లోపు డేటా ఎంట్రీ చేసి డిజిటైజ్ చేయించాలని ఆదేశించారు. దరఖాస్తులను డేటా ఎంట్రీ చేసేటప్పుడు జాగ్రత్తగా చేయాలని, బయటకు వెళ్లకూడదని నిర్దేశించారు. సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో సర్జికల్ క్యాంపు - ప్రజలకు గొప్ప వైద్య సదావకాశం



**అచ్చంపేట, ఫిబ్రవరి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అచ్చంపేట పట్టణ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు గొప్ప వైద్య సదావకాశం అందుబాటులోకి వచ్చింది. ఫిబ్రవరి 8, 9, 10 తేదీల్లో అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో సర్జికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. ఈ క్యాంపులో అన్ని రకాల శాస్త్ర చికిత్సలు (ఆపరేషన్లు) చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. ఆయన ప్రజలను ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సర్జికల్ క్యాంపులో పాల్గొనగలరని విజ్ఞప్తి చేశారు.

## వెల్దండ గురుకుల హాస్టల్‌లో విద్యార్థినిల ఇబ్బందులు

- తల్లిదండ్రుల ఆవేదన




**వెల్దండ, ఫిబ్రవరి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలోని బాలికల సోషల్ వెల్ఫేర్ గురుకుల హాస్టల్‌లో విద్యార్థినీలు మౌలిక వసతులు లేకపోవడం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకే రూమ్‌లో చదవడం, పండుకోవడం, బట్టలు మార్చుకోవడం వంటి పనులు చేయడం ఎంతో కష్టసాధ్యమైందని విద్యార్థులు తెలిపారు. ఈరోజు విద్యార్థుల తల్లిదండ్రులు వెల్దండ తాసిల్దార్ కార్తీక్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. "విద్యార్థినిలకు మౌలిక వసతులు మెరుగుపరచాలని" తల్లిదండ్రులు వివరించారు. రెండో శనివారం పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు, విద్యార్థులతో కొంతసేపు గడపాలంటే ఎండలో కూర్చోవలసిన పరిస్థితి ఉందని, హాస్టల్ గేటు ముందు మురికి కాలు వలన పందులు, దోమలు, దుర్వాసన వల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. తాలూకా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి పరిశీలించినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని, ఇప్పటికైనా స్పందించి విద్యార్థులకు అదనపు గదులు సమకూర్చాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఢిల్లీలో బిజెపి గెలుపు చారిత్రాత్మకం

-అవినీతి పాలనను తిరస్కరించిన ఢిల్లీ ప్రజలు
-దేశంలో ఆదరణ కోల్పోతున్న కాంగ్రెస్ పార్టీ
-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులునెల్లి శ్రీవర్ధన్ రెడ్డి
-రాజకీయాలలో మార్పు తెస్తానని అవినీతిలో కూడుకుపోయిన కేజ్రీవల్
-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య
-షాద్ నగర్ చౌరస్తాలో ఢిల్లీ విజయోత్సవాలు నిర్వహించిన బిజెపి శ్రేణులు



**షాద్ నగర్, ఫిబ్రవరి 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ముందు నుండి ఉహించిన విధంగానే ఢిల్లీలో 26 సంవత్సరాల తర్వాత నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా ఈరోజు షాద్ నగర్ ముఖ్య కూడలిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య గారి నేతృత్వంలో బిజెపి విజయోత్సవాలను నిర్వహించి,అనంతరం స్వీట్లతో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, వెంకటేష్ గుప్త,వంశీ కృష్ణ,ఎంకనోళ్ల వెంకటేష్,చెట్ల వెంకటేష్,మల్చలం మురళి,పసుపుల ప్రశాంత్ ముదిరాజ్,మోహన్ సింగ్,మల్చలం రాము తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు అవినీతి పాలనను తిరస్కరించారని,ఢిల్లీ ప్రజలు అభివృద్ధి సుపరిపానను కోరుకున్నారని అందుకే బిజెపి కి పట్టం కట్టారని అన్నారు.ప్రియతమ నేత శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో 26 సంవత్సరాల తరువాత బిజెపి ఘన విజయం సాధించిందని అన్నారు. అరవింద్ కేజ్రీవల్ గారు ఢిల్లీ రాజకీయాలలో అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేసిన అన్నా అజారే గారి వెంట ఉంటూ వారి ముసుగులో రాజకీయాలలోకి వచ్చిన తర్వాత, కేజ్రీవల్ నిజస్వరూపాన్ని ఢిల్లీ ప్రజలు తెలుసుకోవడానికి పది సంవత్సరాలు పట్టింది అదేవిదంగా తెలంగాణాలో ఉద్యమం ముసుగులో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నిజస్వరూపాన్ని తెలంగాణా ప్రజలు తెలుసుకోవడానికి పది సంవత్సరాలు పట్టిందని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణాలో బీఆర్ఎస్ కు స్థానం లేదని అదేవిదంగా కాంగ్రెస్ యొక్క మోసాలను ప్రజలు గ్రహిస్తున్నారని అన్నారు. ఢిల్లీ ప్రజలు అవినీతి పాలనను తిరస్కరించారని, ఢిల్లీ ప్రజలు అభివృద్ధి సుపరిపాలనను కోరుకుంటున్నారని అన్నారు. దేశంలో రోజురోజుకు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ ఆదరణ కోల్పోతుందని అన్నారు. రాజకీయాలలో మార్పు తెస్తానని అధికారం లోకి వచ్చి అవినీతిలో కొడుకుపోయిన కేజ్రీవల్ ను ఓటమి పాలు చేసారని,ఆప్ పార్టీ లో ఢిల్లీ ప్రజలు అందరిని ఓడించారని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని,భవిష్యత్ లో తెలంగాణా లో కూడా బిజెపి అధికారంలోకి రాబోతుందని,అదేవిదంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు సూపరిపాలనకు పట్టం కట్టారని,అవినీతిని తిరస్కరించారని అన్నారు. భవిష్యత్ లో కూడా తెలంగాణా లో బిజెపి అధికారంలోకి వస్తుందని,స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జె నర్సింహా,మహేందర్ రెడ్డి,రంగన్న, బాల్ రెడ్డి, సాయి గౌడ్,శివా నందు,గణేష్ నాయక్,నర్సింహా,పిట్టల నరేష్,గజ్జల ప్రవీణ్,విజయ్,గంగపూర్ సురేష్,కిషన్ నాయక్,రమణ,శ్రీనివాస్ రెడ్డి,రవి నాయక్,శంకర్ నాయక్,ఆంజనేయులు,నక్కల మల్లేష్,వివేక్,యాదగిరి ,బిక్షపతి, దివిటి వెంకటయ్య తదితర నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.
**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.
చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# గాడిద గుడ్డు అన్నారు... ఢిల్లీ ప్రజలు గుండు సున్నా ఇచ్చారు

-షాద్ నగర్ బిజెపి సీనియర్ నేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి
-ఇకపై ఏ ఎన్నికలు అయినా మీరు అయ్యేది జీరోలే
-ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం
- రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి విజయం తథ్యం
-షాద్ నగర్ నియోజకవర్గంలో దౌర్జన్య రాజకీయాలకు చెక్
-దేశ శుద్ధి తర్వాత ముందు మనసు శుద్ధి చేసుకోండి..



**షాద్ నగర్, ఫిబ్రవరి 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటికి ముందు కేంద్రం ఏమిచ్చింది గాడిద గుడ్డు అంటూ చౌకబారు విమర్శలు చేయగా దేశ రాజధాని ఢిల్లీలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుండుసున్న ఇచ్చారని ఇకపై ఏ ఎన్నికలు ఏ రాష్ట్రంలో ఏ ప్రాంతంలో జరిగిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని జీరో చేస్తారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్ నగర్ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి విమర్శించారు.
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంపై షాద్ నగర్ బిజెపి సీనియర్ నేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీతోనే ఢిల్లీ అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో తెలంగాణ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేశారని అక్కడ కాంగ్రెస్ పరిస్థితి గుండు సున్నా అని అన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీ సత్తా ఏంటో తెలుస్తోందని అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో రాహుల్ గాంధీకి గాడిదగుడ్డు వచ్చిందని ఎద్దేవా చేశారు. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఢిల్లీ ఫలితాలే పునరావృతం అవుతాయని పేర్కొన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయని తెలిపారు. 27 ఏళ్ల తర్వాత అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలిందని అన్నారు. మార్పు కోసమే ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించారని ఉద్ఘాటించారు. దేశ రాజధానిలో మంచినీళ్లు దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధిష్టానానికి మైండ్ బ్లాక్ అయిందని జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు తర్వాత సర్పంచ్ ఎన్నికలు అంటున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఎదురు అవుతోందని పేర్కొన్నారు.

**-దేహశుద్ధి తర్వాత .. ముందు మనసు శుద్ధి చేసుకోండి..**

షాద్ నగర్ రాజకీయాలు ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని అభివృద్ధి విషయంలో ప్రశ్నిస్తే దేహశుద్ధి అంటున్నారని ఇలాంటి దౌర్జన్య దుర్మార్గపు రాజకీయాలను ప్రజలు సహించాలని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ప్రజలు బుద్ధి చెప్పినట్టే రాబోయే అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం నేర్పించబోతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల తలపొగురు దించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. జీరో పాలనలో పాలకులు ప్రజాభివృద్ధిలో గుండు సున్న చుట్టారని ఇక ఎప్పుడూ ఏ ఎన్నికలు అయిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే ఇస్తారని అన్నారు. ప్రశ్నించే ప్రతిపక్షాలను దిన శుద్ధి చేస్తాం అంటున్న నాయకులు ముందు పార్టీలో అంతర్గత శుద్ధి బహిర్గత శుద్ధి ఆ తరువాత వాక్ శుద్ధి చేయాలని దేహశుద్ధి చేయడం అందరికీ వస్తుందని ప్రతిపక్షాలను బెదిరించాలని చూస్తే ఎవరు ఊరుకునే ప్రసక్తే లేదని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఫైర్ అయ్యారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ దౌర్జన్య రాజకీయాలకు బిజెపి చెక్ పెడుతుందని హెచ్చరించారు..

# దేశ రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం



**మర్రిగూడేం,ఫిబ్రవరి 8 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
దేశ రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించింది. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా మర్రిగూడేం మండల కేంద్రంలో మండల బీజేపీ అధ్యక్షుడు రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి విజయోత్సవ ర్యాలీ నిర్వహించి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఓబీసీ నాయకులు నారోజు కుమారస్వామి చారి మాట్లాడుతూ.. ఢిల్లీ అసెంబ్లీ లో 70 స్థానాలకు గాను 48 స్థానాలకు కైవసం చేసుకుని కాంగ్రెస్ మరియు ఆమ్ ఆద్మీ, పార్టీలను ప్రజలు చీపురుకట్టతో ఊడ్చిపడేసారని హర్షం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి దేశ ప్రజలు పట్టం కడుతున్నారన్నారనీ ఆయన అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘన విజయం సాధించి, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోనూ బిజెపి జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి యాస అమరేందర్ రెడ్డి, ఓబీసీ జిల్లా మోర్చ నాయకులు పిట్టల శ్రీనివాస్, పందుల రాములు గౌడ్, జిల్లా కిషోర్, వేనేపల్లి శ్రీనివాస్ రావు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి యాస అశోక్ రెడ్డి, మండల నాయకులు పంగా యాదయ్య, కీసర రవీందర్ రెడ్డి, దండేద్కర్ మహేష్, ఎస్ సి మోర్చ నాయకులు గ్యార గిరి, ప్రదీప్ రెడ్డి, దామోదర్, సైదులు, పంగా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఎన్నికలలో బిజెపి ఘనవిజయం తో నాగర్ కర్నూల్ బిజెపి శ్రేణుల సంబరాలు



**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఢిల్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించినందుకు నాగర్ కర్నూల్ బస్టాండ్ చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు డప్పులతో మరియు పటాసులు పేల్చి సంబరాలు జరిపారు. 27 సంవత్సరాల తర్వాత బీజేపీ అఖండ విజయం సాధించి ఢిల్లీ గడ్డమీద జెండా ఎగరవేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వోల్దాస్ రాము, టౌన్ ప్రెసిడెంట్ రాము, టౌన్ జనరల్ సెక్రటరీ ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, "భారతీయ జనతా పార్టీ విజయం దేశ విజయంగా" పేర్కొన్నారు. "అవినీతి అక్రమాలతో మసిపూసి, మామిడికాయ చేసి, అమాయకుడిగా నటించిన కేజ్రీవాల్ తన అవినీతి మరకలను బయటకు తెలియకుండా నటించాడు. రైతు చట్టాలపై వ్యతిరేక భావజాలం, యమునానదీ జలాలను విషపూసుకోవడం, కలిస్తాన్ ఉద్యమానికి మద్దతు ఇచ్చడం, రోహింగ్యాలకు ఆశ్రయం కల్పించడం, లిక్కర్ స్కాంలో ప్రధాన పాత్ర వహించడం వంటి అనేక అవినీతి, దేశ వ్యతిరేక చర్యల్లో భాగస్వామ్యం వహించాడు. ప్రజలు తన అసలు రూపం గ్రహించి కర్రగాల్సి వాత పెట్టారు" అని పేర్కొన్నారు. "భవిష్యత్తులో తెలంగాణలో కూడా బీజేపీ అధికారం లోకి వస్తుంది మరియు స్థానిక సంస్థల్లో విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందని" వారు తెలిపారు. "ప్రజలకు నేను పోని అబద్ధాలు చెప్పి అధికారం లోకి రావాలని ప్రయత్నించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి గుణపాఠం నేర్పించారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టు, గాడిద గుడ్డే ఇచ్చారు వారికి. ఢిల్లీ కేంద్రంగా ఇంతటి అమోఘమైన విజయంలో పాలుపంచుకున్న భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. ఢిల్లీ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు" అని వారు అన్నారు.

# విలేఖరి మల్లేష్ గౌడ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కడ్తాల్, ఫిబ్రవరి 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన సాక్షి దినపత్రిక విలేకరి కందికంటి మల్లేష్ గౌడ్ మాతృమూర్తి కందికంటి యాదమ్మ నాలుగురోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు.

# నల్లెళ్ల మాజీ సర్పంచ్ ఎర్రంరెడ్డి సుధాకర్ రెడ్డి కన్నుమూత





**కురవి,ఫిబ్రవరి 08 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :**
మహబూబాబాద్ జిల్లా కురవి మండల నల్లెళ్ల గ్రామానికి చెందిన ప్రజలకు ఎంతో సుపరిచితుడు అయిన సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్రంరెడ్డి సుధాకర్ రెడ్డి కన్నుమూశారు విషయం తెలుసుకున్న భారస మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భారాస నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి , బజ్జూరి పిచ్చిరెడ్డి , తోట లాలయ్య , చంద్ర రెడ్డి , గుగులోత్ రవి నాయక్ , మహబూబ్ పాషా , నల్లని నవీన్ రావు , బండి దీపక్ గౌడ్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి కన్నుమూత

**- ముస్లిం మైనార్టీ... సంతాపం**





**కురవి,ఫిబ్రవరి 08 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
కురవి మండల నల్లెళ్ల గ్రామానికి మాజీ సర్పంచ్ ఎర్రంరెడ్డి సుధాకర్ రెడ్డి స్వర్గస్తులయ్యారు. మండల ప్రజలు, గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఆయన మృతిపట్ల స్థానిక ముస్లిం మైనార్టీ లీడర్స్ ఖాజా, ముస్తఫా .. పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ప్రగాఢ సానుభూతిని తెలిపి, సంతాపం వ్యక్తం చేశారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్థులు అంత్యక్రియాల్లో పాల్గొన్నారు.

# డిల్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపుతో కార్యకర్తల సంబరాలు



**మాడుగుల, ఫిబ్రవరి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారతదేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించి, 27 సంవత్సరాల తరువాత భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బీజేపీ 47 స్థానాల్లో ఘనవిజయం సాధించిన సందర్భంగా, మాడుగుల కేంద్రంలో బీజేపీ నాయకులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు సూదిని శివరాం రెడ్డి, మండల అధ్యక్షుడు పెద్దయ్య యాదవ్, కల్వకుర్తి నియోజకవర్గ బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ మెట్టు శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకుడు జక్కుల జంగయ్య యాదవ్, సీనియర్ నాయకుడు రెడ్డెమోని జంగయ్య యాదవ్, మండల బీజేపీ మాజీ ఉపాధ్యక్షుడు ఏర్కలి కాటం గౌడ్, ఎమ్మే పర్వతాలు, ఆంజనేయులు సేటు, ఎమ్మే కృష్ణ, బెల్లంకొండ కృష్ణ, మండల యువ నాయకుడు అదిమల్ల గిరి, కొత్తపల్లి యాదయ్య, కేశమోని కృష్ణ, మండల బీజేపీ ఎస్సీ మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి మధు, సీనియర్ నాయకుడు ఈరమల్ల శ్రీను, గొర్రె శ్రీను, పెంటయ్య, కృష్ణయ్య, మంగ్త నాయక్, మాడుగుల ఎస్టీ మోర్చా అధ్యక్షుడు శ్రీను నాయక్, కుభ్య తండా మాజీ ఉపసర్పంచ్, అభిమానులు, మరియు స్థానికులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు ప్రతిభను చాటి జాతీయ స్థాయిలో రాణించాలి

**- పాపిశెట్టి రాము, వగ్గు మహేష్**



**ఆమనగలు, ఫిబ్రవరి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ పోటీలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. టోర్నమెంట్‌ను మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వగ్గు మహేష్, స్థానిక నాయకులు, నిర్వాహకులతో కలిసి పాపిశెట్టి రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా వగ్గు మహేష్ మాట్లాడుతూ, “క్రీడాకారులు తమ ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి పేరు తీసుకురావాలి. ఇలాంటి పోటీలు క్రీడాకారులకు వేదికగా మారి, వారి ప్రతిభను మెరుగుపర్చేందుకు ఉపయోగపడతాయి,” అని అన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ఈ టోర్నమెంట్‌ను నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్‌లో మొత్తం 10 టీములు పాల్గొన్నాయి. క్రీడాకారుల ప్రోత్సాహార్థం వగ్గు మహేష్ స్వంత నిధులతో టీ-షర్టులు అందజేశారు. అలాగే, పాపిశెట్టి రాము, పవన్‌లు మొదటి బహుమతిని అందించగా, కోరే మహేందర్ రెండవ బహుమతిని అందజేశారు. టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన షీల్డ్స్, నెట్, క్రీడా సామగ్రిని ఎనుమల్ల రమేష్ అందించారు. పోటీల సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేసిన వారికి నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పగిడిపాల పాండు, ఫ్యాక్స్ సీఈవో గోరటి దేవేందర్, నిర్వాహకులు లండం జగన్, మనోహర్ రెడ్డి, కోరే రవి, రాజు, పవన్, సురేష్, చాంద్ పాషా, గుజ్జరి గోపి, చలిచీమల సందీప్, స్థానిక నాయకులు మల్లే పోగు మల్లేష్, కొమ్ము ప్రసాద్, చలిచీమల సతీష్, హఫీజ్, శేఖర్, ఉపాధ్యాయులు దూసకంటి శ్రీధర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పారిశుద్ధ్యం పడకేసిది





**-పాలన గాలికి అభివృద్ధి పాతాళంలోనికి**
**-పరిసర ప్రాంతాలు డంపింగ్ యార్డులుగా మారిన వైనం**
**-అసంపూర్తి రోడ్ల విస్తరణతో సతమతమవుతున్న ప్రజానీకం**
**-బి.ఆర్.ఎస్ మాజీ కౌన్సిల్ బృందం**

**వనపర్తి, ఫిబ్రవరి 8(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
వనపర్తి పట్టణములో బి.ఆర్.ఎస్ మాజీ కౌన్సిల్ బృందం పర్యటించింది. పట్టణములో బి.ఆర్.ఎస్ మున్సిపల్ పాలన అనంతరం అధికారం చేపట్టిన కాంగ్రెస్ మున్సిపల్ పాలనలో, పాలన గాలికి వదిలేసారని, పట్టణాభివృద్ధి పాతాళంలోకి పడిపోయిందని, పరిశుభ్రత లోపించి అస్తవ్యస్తంగా తయారు అయిందని పదవి కాలం ముగిసిన తర్వాత ప్రత్యేక అధికారుల పాలనలో మరింత నిర్లక్ష్యం వల్ల పారిశుధ్యం పడ్కేసిందని మాజీ చైర్మన్ వైస్ చైర్మన్ గట్టు యాదవ్, వాకిటి.శ్రీధర్ ఆరోపించారు.కోటి 30లక్షల రూపాయలతో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసిన ఉపయోగించుకోకుండా చెత్త రోడ్ల ప్రక్కలో వేయడం వల్ల దుర్గంధం వస్తూ ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అదేవిధంగా రోడ్ల విస్తరణ పానగల్ రోడ్డులో చేపట్టకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్లకు ఇరువైపులా ఉన్న ట్రాన్స్ఫర్మర్ల వల్ల రాకపోకలకు ఇబ్బందులు జరుగుతున్నాయనివారు అన్నారు. రామా టాకీస్ దగ్గర మొదట ప్రతిపాదించిన విధంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం వల్ల భవిష్యత్తులో వచ్చే వరదలతో తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని అన్నారు. ఎప్పటికపుడు కాలువలోని సిల్ట్ ఎత్తిపోయకపోవడం వల్ల దుర్గాంధంగా తయారైందని ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణ పారిశుద్ధం పట్ల శ్రద్ధ చూపి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడాలని కోరారు. పాలకులు వచ్చి 14నెలలు అవుతున్నా మిగిలిపోయిన రోడ్ల విస్తరణ చేపట్టకపోవడం అభివృద్ధి పట్ల వారి చిత్తశుద్ధి తెలుపుతుందని అన్నారు.వెంటనే అసంపూర్తి రోడ్ల విస్తరణ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గత 6నెలలో మున్సిపల్ పాలన అవినీతిమయం గా సాగిందని ఇష్టానుసారం బిల్లులు పెట్టుకొని లబ్ధిపొందారని ఆరోపించారు. పదవీ కాంక్షతో అధికారం చేపట్టి పాలన గాలికి వదిలేశారని అన్నారు. పట్టణములో ఏర్పడ్డ అపరిశుభ్రత,అసంపూర్తి రోడ్ల విస్తరణ,కరెంట్ స్థంబాల కొరత కొత్త కాలనీలో ఏర్పడ్డ సమస్యలతో ఒక నివేదిక స్థానిక సంస్థల అదనపు కలెక్టర్కి అందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీచైర్మన్ రమేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ ,బండారు.కృష్ణ, నాగన్న యాదవ్,కంచే.రవి,ప్రేమ్ నాథ్ రెడ్డి,స్టార్ .రహీమ్,ఇమ్రాన్, నందిమల్ల. అశోక్ ,గంధం. పరంజ్యోతి, డాక్టర్. డ్యానియాల్,సూర్యవసం .గిరి ,హేమంత్ ముదిరాజ్,మందరాము, తోట.శ్రీను. పాల్గొన్నారు.

# బిజెపి చారిత్రాత్మక విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన నక్కర కంటి శ్రీనివాస్



**వెల్దండ, ఫిబ్రవరి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో బిజెపి సీనియర్ నేత, మాజీ ఎంపీటీసీ నక్కర కంటి శ్రీనివాస్ ఢిల్లీలో బిజెపి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 27 ఏళ్ల సుదీర్ఘకాలం తర్వాత ఢిల్లీలో బిజెపి విజయం చారిత్రాత్మకమని ఆయన పేర్కొన్నారు. వెల్దండ మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ, “దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాలన అందరూ స్వాగతిస్తున్నారు. దేశ ప్రజలు బిజెపి పాలన పట్ల విశ్వాసాన్ని వ్యక్తం చేశారు” అని శ్రీనివాస్ వివరించారు.

# వంగూరులో గ్రంథాలయ చైర్మన్ గంగపురం రాజేందర్ పర్యటన



**వంగూరు, ఫిబ్రవరి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వంగూరు మండల కేంద్రంలో నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగపురం రాజేందర్ వంగూరు గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా, ఆయనను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు గఫూర్ జనార్ధన్, జయప్రదరావు, చంద్రశేఖర్, ప్రజా బేగం, నరేందర్ గౌడ్, దశరథం, సురేష్, శివుడు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చావుదెబ్బ

**– హరీశ్‌రావు**



**హైదరాబాద్,**
ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కొట్టారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు మిగిలిందని విమర్శించారు. మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ ఘోర పరాజయంలో రాహుల్, రేవంత్ రెడ్డి పాత్ర అమోఘమని సెటైర్లు గుప్పించారు. ఇక్కడ హామీలు అమలు చేయకుండా, ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రాన కాంగ్రెస్‌కు ఓట్లు పడతాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ గ్యారెంటీల నిజస్వరూపం దేశవ్యాప్తంగా బట్టబయలైందని ఆక్షేపించారు. ఢిల్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆగమాగం చేసిన కులగణన ఆ పార్టీకి బెడిసికొట్టిందని విమర్శించారు. ఇప్పటికైనా తప్పులు ఒప్పుకొని, ప్రజలకు క్షమాపణ చెప్పి కులగణను మళ్లీ నిర్వహించాలని సూచించారు. అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసిన తర్వాత అప్పుడు ఇతర రాష్ట్రాల్లో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేసుకోవాలని హితవు పలికారు. లేదంటే రేవంత్ ఎక్కడ అడుగుపెట్టినా ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హరీష్‌రావు హెచ్చరించారు.

# కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్ వర్మ

**4,089 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపు**



**న్యూఢిల్లీ,**
న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానంలో పర్వేశ్ వర్మ 4,089 ఓట్ల భారీ ఆధిక్యంతో ఆప్ అధినేత, మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించారు. కాగా.. గెలుపు అనంతరం ఆయన ఓ ట్వీట్ చేశారు. హిందీలో 'జైశ్రీరామ్' అని రాసుకొచ్చారు. ప్రస్తుతంపర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ పేరు దేశ వ్యాప్తంగా సంచలనం కావడంతో ఆయన ట్వీట్ కూడా వైరల్ అవుతోంది. ఇదిలా ఉండగా.. పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మను ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి పోటీదారుగా చెబుతున్నారు. ప్రవేశ్ వర్మ 1977 నవంబర్ 7న ఢిల్లీలో జన్మించారు. ఆయన భారతీయ జనతా పార్టీ (బిజెపి) సీనియర్ నాయకుడు, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి దివంగత సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. అతని తల్లి పేరు రాంప్యారి వర్మ. ప్రవేశ్ వర్మ స్వాతి సింగ్‌ను వివాహం చేసుకున్నారు. ప్రవేశ్ వర్మ తన ప్రాథమిక విద్యను ఢిల్లీ పబ్లిక్ స్కూలలో పూర్తి చేశారు. దీని తరువాత అతను కిరోరి మాల్ కళాశాల నుంచి గ్రాడ్యుయేషన్ డిగ్రీని పొందారు. అంతర్జాతీయ వ్యాపారంలో ఎంబీఏ పూర్తి చేశారు.

# కెకె సర్వే అట్టర్‌ప్లాప్

**ఢిల్లీ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు**




**న్యూఢిల్లీ,**
తెలుగు రాష్ట్రాల్లో పొలిటికల్ సర్వేల్లో అనూహ్యంగా దూసుకొచ్చిన కేకే సర్వే మరోమారు విఫలం అయ్యింది. ఓటరు నాడి పట్టుకోవడంలో తడబడింది. ఏపీ ఎన్నికల ఫలితాల తర్వాత అతను ఓ ట్రెండ్.. ఎవరూ ఊహించని విధంగా అతను చెప్పినట్లే వైసీపీ సీట్లు రావటం అనేది సంచలనంగా మారింది. ఆ తర్వాత నుంచి కేకే సర్వేపై అంచనాలు భారీగా పెరిగాయి. హర్యానా ఫలితాలు భిన్నంగా వచ్చినా.. మహారాష్ట్రలో మాత్రం అతని ఎగ్జిట్ పోల్ సర్వే నిజం అయ్యింది. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కేకే ఎగ్జిట్ పోల్ కు భిన్నంగా వచ్చాయి. రివర్స్ అయ్యాయి. ఎగ్జిట్ పోల్ లో ఆప్ పార్టీ 44 సీట్లు.. బీజేపీ 26 సీట్లలో విజయం సాధిస్తుందని చెప్పగా.. ఫలితాలు మాత్రం వేరుగా వచ్చాయి. బీజేపీ 48 స్థానాల్లో, ఆప్ 22 సీట్లలో గెలుపొందింది. కేకే ఎగ్జిట్ పోల్ సర్వేకు క్వయిట్ ఆపోజిట్ లో ఎన్నికల ఫలితాలు రావటం విశేషం.ఏడాది కాలంలో కేకే సర్వే ఫలితాలు రెండు రాష్ట్రాల్లో ఆయన చెప్పినట్లు జరిగితే.. మరో రెండు రాష్ట్రాల్లో మాత్రం రివర్స్ అయ్యాయి. ఏపీ, మహారాష్ట్ర ఫలితాలు కేకే సర్వే నిజం అయితే.. హర్యానా, ఢిల్లీలో మాత్రం తప్పయ్యాయి. మొత్తానికి ఢిల్లీ ఫలితాలు మాత్రం కేకే సర్వేకు వ్యతిరేకంగా రావటం చర్చనీయాంశం అయ్యింది. కేకే సర్వే 50 శాతం మాత్రమే నిజం.. బొమ్మా బొరుసా అన్నట్లు ఉంటుందని కొందరు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# న్యూఢిల్లీ విజయంతో బిజెపి విజయోత్సవ ర్యాలీ

**వెల్దండ, ఫిబ్రవరి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ చారిత్రక విజయం సాధించడంతో, వెల్దండ మండల బిజెపి నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి మాట్లాడుతూ, "డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగవంతంగా అభివృద్ధి చెందుతాయి. కేజ్రీవాల్ అవినీతి పాలనకు చమర గీతం పాడి, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని అవినీతి రహిత అభివృద్ధి ప్రభుత్వానికి హస్తిన ప్రజలు జై కొట్టారు" అని పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి, ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని, రాహుల్ గాంధీ, అరవింద్ కేజ్రీవాల్ హామీలను ప్రజలు నమ్మలేదని, తాజా ఫలితాలను బట్టి కాంగ్రెస్ మరియు ఆప్ పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు.
"ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో విజయం సాధించడం హర్షనీయం. కాంగ్రెస్ పార్టీ ఎన్ని రకాలుగా ప్రచారాలు చేసినప్పటికీ, ఢిల్లీ ప్రజలు వారిని తిరస్కరించి డబుల్ ఇంజన్ సర్కార్ కావాలని కోరుకున్నారు" అని తల్లోజు ఆచారి గుర్తుచేశారు.



"గత పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఢిల్లీ ప్రజలు బిజెపి కు పూర్తి మద్దతు ఇచ్చారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని" తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ కన్వీనర్ యెన్నం శేఖర్ రెడ్డి, ఆమనగల్ మాజీ జెడ్పిటిసి కండె హరిప్రసాద్, వెల్దండ మండల అధ్యక్షుడు కురుమిద యాదగిరి, నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిలర్ ఆదోజు శ్రీనివాస్ చారి, సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, తంబాల్ శేఖర్, శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ శ్రీనివాస్, కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ ప్రశాంత్, వడ్డె రాజు, లక్కీ లక్ష్మణ్, బుచ్చయ్య, రమేష్, శ్రీశైలం, ఆనంద్, జంగయ్య, బాబు మరియు బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు పరామర్శ...





**వర్ధన్నపేట, ఫిబ్రవరి 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వర్ధన్నపేట మండల పరిధిలోని పలు బాధిత కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లెల్లెల యాకనాథం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు యాగనాథం భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.అనంతరం అదే గ్రామానికి చెందిన మల్లెపాక శివకుమార్ ఖమ్మం రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, టెంపుల్ చైర్మన్ బుచ్చిమల్లు, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మల్లెపాక సమ్మయ్య, గుంటి కుమారస్వామి,గద్దం సమ్మయ్య,తుళ్ళ రవి, తీగల సునీత గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో నాలుగు విమానాల అత్యవసర ల్యాండింగ్




**హైదరాబాద్,**
శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌లో నాలుగు అంతర్జాతీయ విమానాలు ల్యాండింగ్ అయ్యాయి. వాతావరణం అనుకూలించకపోవడంతో వాటిని ఇక్కడే ల్యాండ్ చేశారు. చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో వాతావరణం అనుకూలించకపోవడం కారణంగా అక్కడికి వెళ్లే విమానాలను శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు దారి మళ్లించారు. ఈ క్రమంలో.. సింగపూర్– చెన్నై, చెన్నై–సింగపూర్, లండన్– చెన్నై, ముంబయి–చెన్నై విమానాలను శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో ల్యాండింగ్ చేశారు. ఉదయం 7 గంటల నుండి చెన్నైలో దట్టమైన పొగమంచు కురుస్తోంది. ఈ క్రమంలో చాలా విమానాలను ఇతర ఎయిర్ పోర్టుకు దారి మళ్లించారు అధికారులు. ఈ క్రమంలో వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం చెన్నై విమానాశ్రయంలో ఖతార్ ఎయిర్‌వేస్ కార్గో విమానం ల్యాండింగ్ ప్రయత్నం విఫలం కావడంతో బెంగళూరు ఎయిర్ పోర్టుకు మళ్లించారు. మరోవైపు.. పొగమంచు కారణంగా దృశ్యమానత తక్కువగా ఉందని, రన్‌వేను చూడటం కష్టమవుతుందని చెన్నై విమానాశ్రయ అధికారులు తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా విమానాలను దారి మళ్లించామని చెబుతున్నారు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి అధికారులు విచారం వ్యక్తం చేశారు.

# 10న చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం

**–విజన్ డాక్యుమెంట్ తదితర అంశాలపై చర్చ**

**అమరావతి,**
ఏపీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు, రుణాలు అందించి వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఈ నెల 10వ తేదీన సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం జరుగనున్నది. 229, 230 వ బ్యాంకర్ల సమావేశాలను ఒకేసారి నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా గత ఏడాది అక్టోబరు 17 తేదీన ఎస్ఎల్ బీసీ సమావేశం జరిగింది. ఎల్లుండి జరగబోయే



సమావేశంలో వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలు, పీ4 విధానం అమలు అంశాలపై ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. ప్రాథమిక రంగానికి రుణాల వితరణ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహకారం, వార్షిక రుణ ప్రణాళికలపై సమీక్ష, 228 వ బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, యాక్షన్ టేకెన్ రిపోర్టు పైన ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. టిడ్కో ఇళ్లు, డ్వాక్రా రుణాలు, ముద్రా రుణాలు, స్టాండప్ ఇండియా, పీఎం స్వానిధి లాంటి కేంద్ర పథకాలపైనా సమీక్షించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ నెట్వర్క్ డిజిటల్ జిల్లాల అంశంపైనా ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర శాఖల మంత్రులు.. ఉన్నతాధికారులు హాజరు కానున్నారు.

## బిజినెస్

# ఎల్ఐసీ లాభం రూ.11,056 కోట్లు




న్యూఢిల్లీ

ప్రభుత్వ రంగంలోని భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ (ఎల్ఐసీ) డిసెంబరుతో ముగిసిన తృతీయ త్రైమాసికంలో రూ.11,056 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికం (రూ.9,444 కోట్లు)తో పోల్చితే లాభం 17 శాతం వృద్ధి చెందింది. డిసెంబరు త్రైమాసికంలో వ్యయ నిష్పత్తి తగ్గటం ఎంతగానో కలిసి వచ్చిందని ఎల్ఐసీ పేర్కొంది. కాగా త్రైమాసిక సమీక్షా కాలంలో నికర ప్రీమియం ఆదాయం రూ.1,17,017 కోట్ల నుంచి రూ.1,06,891 కోట్లకు తగ్గింది. మరోవైపు మొత్తం ఆదాయం కూడా రూ.2,12,447 కోట్ల నుంచి రూ.2,01,994 కోట్లకు తగ్గింది. ఈ కాలంలో వ్యయా లు రూ.18,194 కోట్ల నుంచి రూ.14,416 కోట్లకు తగ్గాయి. వినియోగదారుల అవసరాలకు తగ్గట్టుగా ఉత్పత్తుల్లో మార్పులు చేయటంతో పాటు వ్యూహాత్మకంగా వ్యవహరించటం ఎంతగానో కలిసివచ్చిందని ఎల్ఐసీ ఎండీ, సీఈఓ సిద్ధార్థ మొహంతి తెలిపారు.

# గృహ రుణాలపై తగ్గనున్న భారం



ఐదేళ్ల తర్వాత ఆర్‌బీఐ గృహ రుణాలు తీసుకునే వారికి శుభవార్త చెప్పింది. శుక్రవారం జరిగిన భేటీలో రెపో రేటును 6.5 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గించింది. దీంతో బ్యాంకులు కూడా గృహ, ఇతర రిటైల్ రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించనున్నాయి. రెపో రేటు తగ్గింపు ప్రభావం గృహ రుణాల ఈఎంఐలపై ఎలా ఉంటుందంటే? ప్రస్తుతం బ్యాంకులు మంచి పరపతి రేటింగ్ ఉన్న వ్యక్తులకు ఇచ్చే గృహ రుణాలపై కనీసం 9 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఇది 8.75 శాతానికి తగ్గనుంది. మంచి పరపతి రేటింగ్ ఉన్న ఒక వ్యక్తి 20 ఏళ్ల కాలానికి తాను తీసుకున్న రూ.30 లక్షల గృహ రుణంపై ప్రస్తుతం 9 శాతం వడ్డీ రేటు చొప్పున నెలకు రూ.26,992 ఈఎంఐగా చెల్లిస్తున్నారు. బ్యాంకులు ఈ వడ్డీ రేటును 8.75 శాతానికి కుదిస్తే ఈ ఈఎంఐ భారం రూ.26,551కు తగ్గనుంది. అంటే నెలకు చెల్లింపు భారం 1.78 శాతం (రూ.480) తగ్గనుంది.

ఏది బెటర్: ప్రస్తుతం గృహ రుణాలు తీసుకున్న వారి ముందు రెండు మార్గాలున్నాయి. అందులో ఒకటి తగ్గే వడ్డీ రేటుకు అనుగుణంగా ఈఎంఐల భారం తగ్గించుకోవడం. రెండోది ఈఎంఐ చెల్లింపు మొత్తాన్ని అలాగే ఉంచుకుని రుణ చెల్లింపు కాలపరిమితి తగ్గించుకోవడం. రెండో ఆప్షన్‌తో గృహ రుణం త్వరగా తీరిపోయి ఇల్లు పూర్తిగా సొంతమవుతుంది.

**ఇది ఎలాగంటే:** ఒక వ్యక్తి ఏడాది క్రితం 20 ఏళ్లల్లో చెల్లించేలా తొమ్మిది శాతం వడ్డీ రేటుతో రూ.50 లక్షల గృహ రుణం తీసుకున్నాడనుకుందాం. ఈ వడ్డీ రేటు ప్రకారం రుణ కాల పరిమితి తీరేసరికి అతడు చెల్లించాల్సిన ఈఎంఐల మొత్తం దాదాపు రూ.58 లక్షలు. ఇప్పుడు వడ్డీ రేటు అర శాతం తగ్గితే 20 ఏళ్లలో చెల్లించాల్సిన ఈఎంఐల మొత్తం రూ.50 లక్షలకు తగ్గుతుంది. పాత ఈఎంఐనే కొనసాగిస్తే చెల్లింపు కాలపరిమితి 240 నెలల నుంచి 222 నెలలకు తగ్గుతుంది. అదే వడ్డీ రేటు పావు శాతం మాత్రమే తగ్గి, పాత ఈఎంఐ కొనసాగిస్తే చెల్లింపుల కాలపరిమితి 240 నుంచి 230కి తగ్గుతుంది.

# భారీగా పెరిగిన విదేశీ మారకద్రవ్యం..

### -ఆర్‌బీఐ డేటాలో సంచలన నిజాలు

జనవరి 31తో ముగిసిన వారానికి భారతదేశ ఫారెక్స్ నిల్వలు 1.05 బిలియన్ డాలర్లు పెరిగి 630.607 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బీఐ ఇటీవల తెలిపింది. గత నివేదికలో మొత్తం నిల్వలు 5.574 బిలియన్ల డాలర్ల నుంచి పెరిగి 629.557 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. రూపాయిలో అస్థిరతలను తగ్గించడంలో ఆర్‌బీఐ కీలక చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా ఫారెక్స్ మార్కెట్ జోక్యాలతో పాటు పునఃమూల్యాంకనం వంటి చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఆర్‌బీఐ చర్యల కారనంగా గత కొన్ని



వారాలుగా వాల్యూ పరంగా తగ్గుతున్న నిల్వలు వరుసగా రెండవ వారంలో పెరిగాయి. 2024 సెప్టెంబర్ చివరి నాటికి ఫారెక్స్ నిల్వలు ఆల్ టైమ్ గరిష్ట స్థాయికు చేరాయి. అంటే ఫారెక్స్ నిల్వలు 704.885 బిలియన్ల డాలర్లకు పెరిగాయి.జనవరి 31తో ముగిసిన వారానికి నిల్వల్లో ప్రధాన భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 207 మిలియన్ డాలర్లు తగ్గి 537.684 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని శు క్రవారం విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడైంది. డాలర్ పరంగా వ్యక్తీకరించిన విదేశీ కరెన్సీ ఆస్తులలో విదేశీ మారక నిల్వలలో ఉన్న యూరో, పౌండ్ మరియు యెన్ వంటి యూఎస్ యేతర యూనిట్ల పెరుగుదల లేదా తరుగుదల ప్రభావం ఉంటుంది. ఈ వారంలో బంగారం నిల్వలు 1.242 బిలియన్ డాలర్లు పెరిగి 70.893 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపింది.

# బుమ్రా గాయంపై ఉత్కంఠ

భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా గాయానికి సంబంధించి అప్డేట్ మరి కొన్ని గంటల్లో తెలిసే అవకాశముంది. ఇప్పటికే చికిత్స కోసం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీకి చేరుకున్న బుమ్రాకు శుక్రవారం స్కాన్లు జరిగాయి. రిపోర్టులు మొత్తం ఒక్కరోజులో రెడీ అవుతాయని తెలుస్తోంది. ఈ రిపోర్టుల పరిశీలన అనంతరం బుమ్రా గాయంపై బీసీసీఐ మెడికల్ టీమ్ ఒక అవగాహనకు వచ్చే అవకాశముందని తెలుస్తోంది. ఆ తర్వాతే ఈ విషయంపై టీమ్ మేనేజ్మెంట్ కు దిశానిర్దేశం చేసే చాన్స్ ఉంది. మరోవైపు ఈ రిపోర్టులను న్యూజిలాండ్ కు చెందిన ఫేమస్ డాక్టర్ షౌటన్ కు పంపుతారు. గతంలో కూడా బుమ్రాకు చికిత్స అందించాడు. సిడ్నీలో బుమ్రా గాయపడినటప్పటి నుంచి తనను పర్యవేక్షిస్తున్నాడు. చికిత్స కోసం ఈనెల 2న ఎన్సీఏకు బుమ్రా వచ్చాడు. అప్పటి నుంచి నిపుణుల పర్యవేక్షణలో చికిత్స జరుగుతోంది. ఇక రిపోర్టుల అనంతరం తాజా స్థితిగతులపై బుమ్రాకు బ్రీఫ్ ఇవ్వనున్నారు. అందుకోసం మరొక్క రోజు తను ఎన్సీఏలోనే ఉండనున్నాడు. మరోవైపు ప్రతిష్టాత్మకు చాంపియన్స్ ట్రోఫీ కోసం తుదిజట్టును ప్రకటించేందుకు గడువు ముంచుకొస్తోంది. ఈనెల 11 లోపల తుది స్క్వాడ్ ను ప్రకటించాల్సి ఉంది. ఆలోగా బుమ్రా గాయంపై స్పష్టత రావాలని భారత




అభిమానులు కోరుకుంటున్నారు. ఇక ఇంగ్లాండ్ తో మూడు వన్డేల సిరీస్ కు ఎంపికైన బుమ్రా.ను. గాయం కారణంగా పక్కన పెట్టారు. అతని స్థానంలో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని ఎంపిక చేసినా, అతడిని తొలి వన్డేలో ఆడించలేదు. అయితే పేసర్ హర్షిత్ రాణాను ఆడించగా, తను మూడు వికెట్లతో సత్తా చాటాడు. ఒకవేళ మెగాటోర్నీకి బుమ్రా అందుబాటులో లేకపోతే ఇద్దరిలో ఎవరిని ఎంపిక చేయాలో అని టీమ్ మేనేజ్మెంట్ ఇబ్బందులు పడక తప్పదు. ఈనెల తొలి వారంలో ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరిగిన ఐదో టెస్టులో సందర్భంగా బుమ్రా వెన్నుగాయానికి గురయ్యాడు. మ్యాచ్ మధ్యలో వెన్ను నొప్పికి గురి కావడంతో తను ఆస్పత్రికి వెళ్లి స్కాన్లు కూడా తీసుకొచ్చాడు. అప్పట్లో తను ఐదు వారాలు విశ్రాంతి తీసుకుంటుంటే సరిపోతుందని అన్నారు. ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ కల్లా జట్టులోకి వస్తారని భావించినా, ఇప్పటికీ తన గాయంపై స్పష్టత లేదు. ఇక 2013లో చివరిసారగి ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన భారత జట్టు.. మరోసారి టోర్నీని గెలుచుకోవలని పట్టుదలగా ఉంది. అయితే ఒకవేళ బుమ్రా దూరమైతే అది పెద్ద దెబ్బేనని చెప్పుకోవచ్చు. బుమ్రా లేకపోతే టోర్నీ గెలిచే అవకాశాలు దాదాపు 30 శాతం వరకు దెబ్బ తింటాయని పలువురు మాజీలు అంచనా వేస్తున్నారు. ఇక 2017లో చివరిసారిగా ఈ టోర్నీ ఫైనల్లోకి ప్రవేశించిన భారత్.. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ చేతిలో ఓడిపోయింది. ఈనెల 19 నుంచి ఈ టోర్నీ పాక్ లో ప్రారంభమవుతుండగా, ఈనెల 20 నుంచి తన మ్యాచ్ లను దుబాయ్ లో భారత్ ఆడనుంది. 20న బంగ్లాదేశ్, 23న పాక్, వచ్చేనెల 2న న్యూజిలాండ్ తో లీగ్ మ్యాచ్ లు ఆడుతుంది. ఒకవేళ భారత్ నాకౌట్ కు చేరితే సెమీస్, ఫైనల్ మ్యాచ్ లను కూడా దుబాయ్ లో నిర్వహిస్తారు.

# సచిన్ రికార్డ్?పై రోహిత్ గురి


టీమ్ఇండియా కెప్టెన్ మరో అరుదైన రికార్డ్?కు చేరువయ్యాడు. ప్రస్తుతం ఇంగ్లాండ్?తో వన్డే సిరీస్?లో ఆడుతున్న రోహిత్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ రికార్డ్? బ్రేక్ చేసే అవకాశం ఉంది. అతడు మరో 50 పరుగులు చేస్తే, అంతర్జాతీయ క్రికెట్?లో అత్యధిక పరుగులు చేసిన రెండో భారత ఓపెనర్??గా నిలుస్తాడు. ఇప్పటివరకు రోహిత్ శర్మ 342 మ్యాచ్‌ల్లో ఓపెనర్‌గా బరిలోకి దిగి 45.22 సగటుతో 15,285 పరుగులు చేశాడు. కాగా, ఈ లిస్ట్?లో వీరేంద్ర సెహ్వాగ్ (16,119 పరుగులు) టాప్?లో ఉన్నాడు. సచిన్ (15,335 రన్స్) రెండో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్?తో మిగిలిన రెండు వన్డేల్లో రోహిత్ 50 రన్స్? చేస్తే సచిన్?ను అధిగమిస్తాడు. ఓవరాల్?గా ఈ జాబితాలో శ్రీలంక మాజీ క్రికెటర్ సనత్ జయసూర్య (19,298 పరుగులు) అగ్రస్థానంలో ఉన్నాడు.




## స్పోర్ట్స్

# రెండో వన్డేలో అయ్యర్ ను తప్పించ వద్దు

### -తొలి వన్డేలో కీలక పాత్ర పోషించాడు
### -భారత మాజీ ఆటగాడు హర్భజన్ సింగ్




టీమ్ఇండియా బ్యాటర్? విరాట్ కోహ్లీ గైర్హాజరీ వల్ల ఇంగ్లాండ్?తో తొలి వన్డేలో జట్టులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ అదరగొట్టాడు. విరాట్? స్థానంలో చోటు దక్కించుకున్న అయ్యర్ అర్ధశతకంతో అదరగొట్టాడు. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు రాణించి విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే రెండో వన్డేలో విరాట్ తిరిగి వస్తే అయ్యర్?కు జట్టులో చోటు ఉండదని వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో భారత మాజీ ఆటగాడు హర్భజన్ సింగ్ స్పందించాడు. రెండో వన్డేలో అయ్యర్?ను జట్టులోంచి తప్పించాలని ఆలోచించడం సరైంది కాదని అన్నాడు. ఎవరూ ఊహించనిది అతడు సాధించాడని అన్నాడు. తొలి వన్డేలో రాణించి, సిరీస్?లో భారత్?ను ఆధిక్యంలో నిలపడంలో కీలక పాత్ర పోషించాడని అన్నాడు. ఈ మేరకు జట్టు మేనేజ్?మెంట్?పై అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'శ్రేయస్ అయ్యర్ తానేంటో నిరూపించుకున్న ఆటగాడు. అతడిని జట్టులో నుంచి పక్కన పెట్టాలని ఆలోచిస్తున్నారన్న విషయం నన్ను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గతేడాది జరిగిన వరల్డ్ కప్‌లో చాలా పరుగులు చేశాడు. ఓ ఆటగాడు భారీగా పరుగులు చేస్తే అవకాశాలు వస్తాయని అనుకుంటాం. అతడు తన నుంచి బెస్ట్ ఇచ్చాడు. అందుకే దేవుడు మళ్లీ శ్రేయస్?కు అవకాశం ఇచ్చాడు. మేనేజ్ మెంట్ జట్టులో చోటివ్వకపోయినా అతడికి ఆడే అవకాశాన్ని దేవుడు ఇచ్చాడు. అందుకే 50 పరుగులకు పైగా చేసి మ్యాచ్ స్వరూపానే మార్చేశాడు. అలా ఎవరూ ఊహించనిది అతడు చేశాడు' అని భజ్జీ వ్యాఖ్యానించాడు. రిషబ్ పంత్ చాలా మంచి ఆటగాడని కొనియాడాడు హర్భజన్ సింగ్. అయితే అవకాశాల కోసం పంత్ కొన్నాళ్లు వేచి ఉండాల్సిందేనని అన్నాడు. 'ప్రస్తుతం టీమ్ఇండియా మేనేజ్?మెంట్ ఆలోచిస్తున్న విధానం ప్రకారం వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ కోటాలో కేఎల్ రాహుల్‌ను ఎంపిక చేసేందుకు ఇష్టపడుతున్నట్లు కనిపిస్తోంది. కాబట్టి రిషబ్ పంత్ అవకాశం కోసం వేచి ఉండాలి. కేఎల్ రాహుల్ బాగా రాణిస్తాడని ఆశిస్తున్నాను. పంత్?కు కూడా త్వరలో అవకాశాలు వస్తాయి. అప్పటివరకు వేచి ఉండాలి. ధ్రువ్ జురెల్, సంజూ శాంసన్ కూడా లైన్‌లో ఉన్నారు. ప్రస్తుతం ఎంపికైన జట్టు బాగా రాణిస్తుందని అనుకుంటున్నాను' అని భజ్జీ తెలిపాడు.